# అమెరికా,కనెక్టికట్, హార్ట్ ఫోర్డ్ నగరంలో మనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు






**జనసముద్రం న్యూస్, డిసెంబరు 22, అమెరికా:**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి బర్త్ డే వేడుకలు,అమెరికాలో కనెక్టికట్, హార్ట్ ఫోర్డ్ నగరంలో భూమిరెడ్డి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కనెక్టికట్, హార్ట్ ఫోర్డ్ నగరంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నారైలు అల్ల సుబ్బారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి,దీర్జ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భూమిరెడ్డి పెద్దిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి అనేక మేలు చేసినటువంటి వైఎస్ జగనన్న వెంట ఎల్లవేళలా ఉంటామని ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఆయన మార్గాన్ని విడవబోమని, అలాగే కూటమి ప్రభుత్వం చేసే దుర్మార్గపు చర్యలను ఆటవిక రాజ్యపు పోకడలను ప్రజలలోకి విరివిగా తీసుకెళ్తామని ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా జగనన్న వెంట ఉంటామని భూమిరెడ్డి పెద్దిరెడ్డి తెలియజేశారు.